271) బౌళి

ప॥ ఎందును బోరాదీ సంసారము । కందువ నీమాయ గడవగ వశమా ॥

చ॥ కలిమే చిత్తవికారహేతువది । అలరలేమి దైన్యహేతువు ।
పలులంపటములు బంధహేతువులు । తలగిన నడవదు తను పోషణము ॥

చ॥ మదవికారమిదె మహితయౌవనము । తుదవార్ధకమే దురంతము ।
యిదె యర్థార్జన యాతాయాతన । అదియుమనితే నాకలిఘనము ॥

చ॥ ఎన్నిగడియించే వెన్నిటముంచే- । విన్నిట శ్రీవేంకటేశ్వరుడా ।
అన్నిట నంతర్యామివి నీవే । కన్నదనియ నను గవగవే ॥